Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 27 | హైదరాబాద్ | 18 శుక్రవారం, అక్టోబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

## మూసీ సుందరీకరణ కాదు..

# మూసీ నది పునరుజ్జీవం



హైదరాబాద్,అక్టోబర్17 (తెలంగాణ వీణ):

తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు.

- మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం
- మూడు నెలలు కెటిఆర్, హరీస్, ఈటెల అక్కడ ఉంటారా
- వారికి సకల సౌకర్యాలు కలిగించి ఉంచుతాం
- పేదలను తరిమి కొట్టేంత దుర్మార్గం చేయలేదు
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా
- మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సిఎం రేవంత్

02



## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

02

### కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్

న్యూఢిల్లీ,అక్టోబర్17(తెలంగాణ వీణ):

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది.

## బతుకమ్మ చీరలపై పొంతనలేని మాటలు

### చీరలు లేకుండానే ముగిసిన బుతకమ్మ

### సీతక్క మాటలు అర్థం లేనివంటూ హరీష్ విమర్శలు

2 లో

## షేక్ హసీనాపై అరెస్ట్ వారెంట్

### నవంబర్ 18లోగా హాజరు పర్చాలని కోర్టు ఆదేశం



ఢాకా,అక్టోబర్17(తెలంగాణ వీణ):

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై అరెస్టు వారెంట్ జారీ అయింది. ఆ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఈ వారెంట్ ఇచ్చింది. నవంబరు 18లోగా ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరు పరచాలని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం తన ఆదేశాల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. తర్వాత నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాకు వ్యతిరేకంగా ఐసీటీకి 60 ఫిర్యాదులు అందాయి. వాటిపై ట్రైబ్యునల్ ఇటీవల దర్యాప్తు ప్రారంభించింది.

2 లో

## సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి

### గాలికి కొట్టుకు పోయిన బాబు సూపర్ సిక్స్‌లు


### కేబినేట్‌లో ఒక్కటైనా ఎందుకు చర్చించలేదు

### ఉద్యోగాల కల్పనపై మోడీతో శ్వేతపత్రం విడుదల చేయండి

### మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ షర్మిల



2 లో



## హమాస్‌ను చావుదెబ్బ కొట్టిన ఇజ్రాయెల్.. యాహ్యా సిన్వర్‌ను మట్టుపెట్టిన ఐడీఎఫ్..!

హమాస్‌ను ఇజ్రాయెల్ చావుదెబ్బ కొట్టింది. హమాస్‌కు చెందిన కీలక నేతను ఇజ్రాయెల్ మట్టుపెట్టినట్లు తెలుస్తున్నది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ గాజాలో నిర్వహించిన ఆపరేషన్‌లో ముగ్గురు హమాస్ ఫైటర్లను మట్టుపెట్టినట్లు ప్రకటించింది.

07


## ఇది కెసిఆర్, కెటిఆర్‌దో కాదు... తెలంగాణ ప్రజలది

- బిఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ
- తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం మన పార్టీయే
- కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది
- బిజెపి మత రాజకీయాలు చేస్తోంది
- బిఆర్ఎస్‌వి సమావేశంలో కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్17(తెలంగాణ వీణ):

రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో



## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

### అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి

2

## రేవంత్‌వి తేనె పూసిన మాటలు

### మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిందే

### మందకృష్ణ మాదిగ హెచ్చరిక

హైదరాబాద్,అక్టోబర్17(తెలంగాణ వీణ):



మరో ఉద్యమానికి మాదిగ, ఉపకులాలు సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలుచేసే విషయంలో రాష్ట్రం ముందుంటుందని సీఎం అన్నారని గుర్తుచేశారు. కానీ అమలు విషయంలో జాప్యం చేస్తున్నారని చెప్పారు. 'ఎస్సీ వర్గీకరణ అమలులో ఎందుకు జాప్యం చేస్తున్నారు? మాదిగలపై రేవంత్‌వి తేనె పూసిన మాటలు. నమ్మించడంలో ఘనుడు.. మోసం చేయడంలో అంతకన్నా పెద్ద ఘనుడే. వర్గీకరణ అంశంపై సీఎం తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. ఎస్సీ వర్గీకరణ విషయంలో పంజాబ్, తమిళనాడు తొలి వరసలో నిలిచాయి. ముందు అమలుచేస్తామన్న రేవంత్ మాటలకు విలువ లేకుండాపోయింది' అని మందకృష్ణ మాదిగ విమర్శించారు.

మొదటిపేజీ తరువాయి

## ఇది కెసిఆర్, కెటిఆర్‌దో కాదు...

# తెలంగాణ ప్రజలది

ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్ కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ. ఈ పార్టీ మరో 75 ఏండ్ల పాటు ఒక డీఎంకే లాగా, శిరోమణి అకాలీదళ్ లాగా ఉంటది. ఈ పార్టీ మన తెలంగాణ ప్రజలది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో మనం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్‌నే శత్రువుగా చూడాల్సిన అవసరం లేదు. తెలంగాణ సమాజానికి మరింత డేంజరస్ పార్టీ బీజేపీనే. మతాలను అడ్డంపెట్టుకుని, మతపరమైన రాజకీయాలు చేస్తూ.. దేవుడిని అడ్డుపెంట్టుకుని పిల్లలను రెచ్చగొడుతున్నారు. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 32 జిల్లాల్లో పార్టీ ఆఫీసులు ఉన్నాయి. ప్రతి జిల్లాలో బీఆర్ఎస్వీ సమావేశాలు జరగాలి. మండలం, నియోజకవర్గం స్థాయిలో కమిటీలు వేసుకుందాం. సమర్థవంతమైన విద్యార్థి నాయకులు ఉన్నారు. వారిని జిల్లాలకు పంపుదాం. మండల కమిటీ, కాలేజీ కమిటీలను భర్తీ చేసి కొత్త నాయకత్వాన్ని ఎంకరేజ్ చేసుకుందాం. ఎక్కడికక్కడ సోషల్ మీడియాలో క్రియాశీలక పాత్ర పోషించాలి. కేసులకు భయపడొద్దు.. లీగల్ సెల్‌ను బలోపేతం చేస్తున్నాం. విద్యార్థి నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్వీ లేని కాలేజీ ఉండొద్దు. విద్యార్థి నాయకులకు రాజకీయంగా అవకాశాలు ఇస్తాం. మున్సిపల్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు ఇతర పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# బతుకమ్మ చీరలపై పొంతనలేని మాటలు

**హైదరాబాద్,అక్టోబర్17(తెలంగాణ వీణ):**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రతి బతుకమ్మ పండుగకు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చీరలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఆ బతుకమ్మ చీరలతో ఆడబిడ్డలు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేవారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరలు మాయమయ్యాయి. బతుకమ్మ చీరలపై ప్రజలు ప్రశ్నిస్తే.. మంత్రులు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. కేసీఆర్ ఏటా ఇచ్చే బతుకమ్మ చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి ఎందుకు బంద్ చేసిందన్న దానికి సమాధానం చెప్పకుండా మంత్రి సీతక్క పొంతన లేని వ్యాఖ్యలు చేయడం శోచనీయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మా ప్రభుత్వం ఏటా రూ. 300 కోట్లతో బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిందని ఒప్పుకున్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు అని సీతక్కను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అయితే అంతకు మించిన ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించినట్లు భ్రమలు కలిపించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహిళలకు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు చేయకుండా, ప్రచారం కోరుకోవడం ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు అలవాటుగా మారింది. మహాలక్ష్మి పథకానికి ఈ రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగి ఉన్న 93 లక్షల కుటుంబాలలో 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళను అర్హులుగా తీసుకున్నా.. 10 నెలలుగా నెలకు రూ. 2,500 చొప్పున 93 లక్షల మహిళలకు ఒక్కొక్కరికీ రూ. 25,000 వేలు బాకీ పడ్డారు. అంటే మొత్తం రూ. 23,250 కోట్లు. మహాలక్ష్మి అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రూ. 3,325 కోట్ల లెక్క చెప్పి, చెల్లించాల్సిన రూ. 23,250 కోట్లు కప్పి పుచ్చారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇది కాకుండా కళ్యాణ లక్ష్మి చెక్కులకు అదనంగా తులం బంగారం ఇస్తామని మాట తప్పారు. రూ. 500 గ్యాస్ పథకం, 200 యూనిట్ల గృహజ్యోతిని కొందరికే పరిమితం చేశారు. హామీల అమలు విషయంలో చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అని విమర్శించారు. ఇక మహిళల గౌరవాన్ని నిలబెడుతున్నట్లు చెప్పిన మీ మాటలు అటుంచితే, ముందు మహిళల ప్రాణాలు కాపాడాలని, శాంతి భద్రతలు నిర్వహించి వారి భద్రతకు భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# షేక్ హసీనాపై అరెస్ట్ వారెంట్

భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెను బంగ్లాదేశ్‌కు రప్పిస్తామని, ఆమెపై అరెస్టు వారెంట్లు జారీ చేస్తామని ఐసీటీ నూతన ప్రాసిక్యూటర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆమెను స్వదేశానికి రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయిన సంగతి తెలిసిందే. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది. ఆగస్టు 5న పదవి నుంచి దిగిపోయి భారత్‌కు చేరుకున్న తర్వాత బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు. ఇదిలా ఉంటే.. హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం అన్ని యత్నాలు చేస్తుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ గతంలో పేర్కొంది. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు 45 మందిపై బంగ్లాదేశ్ ఇంటర్నేషన్ క్రైమ్ ట్రిబ్యునల్ గురువారం అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అరెస్టు వారెంట్లు జారీ అయిన వారిలో అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు సైతం ఉన్నారు. విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో జరిగిన మారణహోమం, ఇతర నేరారోపణలపై క్రైమ్ ట్రిబ్యునల్‌లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన రెండు పిటిషన్లపై జస్టిస్ మహ్మద్ గోలం ముర్తాజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తాజుల్ ఇస్లాం వెల్లడించారు. నవంబర్ 18లోగా షేక్ హసీనా సహా మొత్తం 46 మందిని అరెస్ట్ చేసి హాజరుపరచాలని ధర్మాసనం అధికారులను ఆదేశించింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా సాగిన విషయం తెలిసిందే. ఉద్యమాన్ని అణిచివేసేందుకు షేక్ హసీనా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విద్యార్థి నేతలు ఆరోపించారు. హింసాత్మక ఘటనలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నిరసనలు మరింత ఉధృతం కావడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చారు. ఆమె ప్రస్తుతం భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు. హసీనా రాజీనామా తర్వాత నోబెల్ గ్రహీత, ఆర్థిక వేత్త మొహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమంలో హింసకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నది.

మొదటిపేజీ తరువాయి

## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా

# సంజీవ్ ఖన్నా

2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్‌కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. ఢిల్లీ హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్‌గా, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9 న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.

# పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

**హైదరాబాద్,అక్టోబర్17(తెలంగాణ వీణ):**

ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ .. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి.

టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

మొదటిపేజీ తరువాయి

## మూసీ మురికి నుంచి పేదలను

# కాపాడుతాం

'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?' అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్షరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. 'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి' అని సీఎం ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి

**విజయవాడ,అక్టోబర్17(తెలంగాణ వీణ):**

ఎన్నికల ముందు పథకాల పేరుతో మభ్యపెట్టి.. అధికారం చేపట్టాక ఆ హామీలను అమలు చేయడం లేదనికూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన వైఎస్ షర్మిల.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'నిన్నటి క్యాబినెట్ మీటింగ్‌లో సూపర్ సిక్స్‌లో ఒక్క సిక్స్ గురించి అయినా చర్చిస్తారు. ఒక్కటైనా అమలు చేస్తారని అనుకున్నాం. మహిళలకు శుభవార్త చెప్తారని అనుకున్నాం. ఉచిత సిలిండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఈ రెండూ లో బడ్జెట్ స్కీమ్‌లు. వీటిని అమలు చేస్తారని భావించాం. కానీ, ఎక్కడా వాటిని ప్రస్తావించలేదు. బాబు సూపర్ సిక్స్‌లు గాలికి కొట్టుకు పోయాయి. కొత్తగా సిక్స్ పాలసీలు వచ్చాయి. కొత్త పరిశ్రమలు వస్తే మంచిదే. పెట్టుబడులు రావాలి. ఉద్యోగాలు రావాలి. రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తామన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జాబ్ ఫస్ట్ అనేది తమ నినాదం అని సీఎం చంద్రబాబు చెప్పారని షర్మిల గుర్తు చేశారు. 'మాటలన్నీ బాగానే చెప్పారు. కానీ, ఇక్కడే బిలియన్ డాలర్ల ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇవన్నీ అమలు చేసే చిత్తశుద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? 2014లో పెద్ద పెద్ద పథకాలు అన్నారు. అమరావతిని సింగపూర్ అన్నారు. 3ఆ గ్రాఫిక్స్ చూపించారు. అప్పుడు చెప్పిన వాటికి, ఇప్పుడు చెప్పిన వాటికి తేడా లేదు. పాత సినిమాకి కొత్త టైటిల్ పెట్టారు. చంద్రబాబు చెప్తుంటే ఈ కథ ఎక్కడో విన్నట్లుంది అనిపించింది. పాత గిఫ్ట్ కొత్త బాక్స్‌లో ఇస్తున్నారు. ఇవి అమలు అవుతాయా లేదా అనే అనుమానాలు ఉన్నాయని సందేహం వ్యక్తం చేశారు. 'సీఎం చంద్రబాబును ఒక విషయంలో స్వాగతిస్తున్నాం. జాబ్ ఫస్ట్ అనే నినాదం మంచిదే. రాష్ట్రంలో నిరుద్యోగం తారా స్థాయిలో ఉంది. ఉద్యోగాలు లేక వలసలు పోతున్నారు. గత 10 ఏళ్లుగా పరిశ్రమలు లేక యువత వలసలు వెళ్ళింది. రాష్ట్రానికి నిరుద్యోగం అతి పెద్ద సమస్య. నిన్న చంద్రబాబు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు 50 లక్షల మంది ఉన్నారు. ఈ లెక్కన బాబు చెప్పినట్లు ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తే..5 ఏళ్లలో 20 లక్షలు ఇస్తారు. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల కల్పన జరిగితే మిగతా వాళ్ల సంగతి ఏంటి..? ఉద్యోగాలు అని గతంలో మోదీ బీజేపీ ప్రభుత్వం కూడా మోసం చేసింది. 20 కోట్ల ఉద్యోగాలలో మనకు ఎన్ని వచ్చాయి ? ఒక్క ఉద్యోగం ఇవ్వని మోడీకి ఎందుకు చంద్రబాబుకు మద్దతు ఇస్తున్నారు ? రాష్ట్రంలో మీరు ఇచ్చే 20 లక్షలకు తోడు మరో 30 లక్షల ఉద్యోగాలు మోడీ ఇవ్వాలి. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు డిమాండ్ చేయాలి. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఇద్దరు కలిసి కూర్చొని ఉద్యోగాల కల్పన పై వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.' అని షర్మిల డిమాండ్ చేశారు.'రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాల కల్పన చేస్తామని చెప్పిందో.. ప్రధాని మోదీ కూడా అన్ని ఉద్యోగాలు ఇవ్వాలి. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల పరిధిలో దాదాపు 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేస్తారో శ్వేత పత్రం విడుదల చేయాలి. గత 10 ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కావడం లేదు. మొత్తం ఎన్ని ఖాళీలు ఉన్నాయనేది తేల్చాలి. జాబ్ క్యాలెండర్ ప్రకారం అన్ని పోస్టులు భర్తీ చేయాలి. లోకేష్.. మోదీకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారట. 21 మంది ఎంపీలు ఇస్తామని చెప్పి ఇచ్చారట. అయ్యా లోకేష్ గారు.. మీరు ఇచ్చిన మాట సరే.. మోదీ ఇచ్చిన మాట ఏంటి ? రాష్ట్రంలో ఉన్న 25 ఎంపీలు అందరూ మోదీకి ఊడిగం చేస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతిలో నిలబడి మోదీ చెప్పారు. ఆయన ఇచ్చిన మాట ఎక్కడ పోయింది? హోదా వచ్చి ఉంటే.. పరిశ్రమల కోసం ఎక్కడికి పోవాల్సిన అవసరం లేదు. పోటీ పడి మరీ పరిశ్రమలు వస్తాయి. ప్రత్యేక హోదా ఉన్న ఉత్తరాఖండ్‌లో 2 వేల పరిశ్రమలు వచ్చాయి. హిమాచల్ ప్రదేశ్‌లో దాదాపు 10 వేల పరిశ్రమలు వచ్చాయి. మరి హోదా మీద మోదీ ఇచ్చిన మాట ఎక్కడ పోయింది? పోలవరం నాది భాధ్యత అని మోదీ అన్నారు. అమరావతిని న్యూ ఢిల్లీని మించిన రాజధానిని చేస్తామన్నారు. చేతిలో మట్టి కొట్టి పోయాడు తప్పితే ఒక్క రూపాయి ఇవ్వలేదు. వెనుక బడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అన్నారు.. ఇవ్వలేదు. విశాఖ స్టీల్‌కి ఒక్క క్యాపిటల్ మైన్ ఇస్తే మోదీకి జరిగే నష్టం ఏముంది..? ఇదే విషయాన్ని ప్రధాని మోదీని మంత్రి లోకేష్ అడగాలి.' అని షర్మిల డిమాండ్ చేశారు. 'సూపర్ సిక్స్ పాలసీలు సరే.. సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడికి పోయాయి. 20 లక్షల ఉద్యోగాలు అని అన్నారు. అంటే నిరుద్యోగ భృతి ఉన్నట్లా ? లేనట్లా ? నిరుద్యోగ భృతి మీద 2014 లోనే మీరు రూ. 2 వేలు ఇస్తాం అన్నారు. ఇప్పుడు రూ. 3 వేలు అంటున్నారు. ఇంత వరకు భృతిపై జాడ లేదు. తల్లికి వందనం నిధుల కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద 15 వందలు అన్నారు.. ఏమయ్యింది ? ఉచిత సిలిండర్లకు దసరా అన్నారు.. దీపావళి అన్నారు.. రేపు సంక్రాంతి అంటారేమో.. ఇది చాలా తక్కువ బ్జడెట్ పథకం. ఏడాదికి రూ. 2 వేల నుంచి రూ. 4 వేల కోట్లకు ఖర్చు అయ్యే పథకానికి నిధులు లేవా? ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏమయ్యింది ? వైఎస్ జగన్‌కి తెలియదేమో.. హర్యానా ఎన్నికలతో ఏపీనీ ఎలా పోలుస్తారు ? ఏపీలో ప్రజల నాడికి అనుకూలంగా ఫలితాలు వచ్చాయి. హర్యానాలో ప్రజల నాడికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ఏపీలో ఫలితాలు అనుకున్నట్లే వచ్చాయి. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీదరించుకున్నారు. లిక్కర్ విషయంలో జగన్‌కి, చంద్రబాబుకు పెద్దగా తేడా ఏమీ లేదు. జగన్ హయంలో లిక్కర్ మాఫీయా, తాడేపల్లి ప్యాలెస్‌కి లింక్ ఉంది. చంద్రబాబు హయాంలో నియోజక వర్గంలోని తమ్ముళ్ల చేతుల్లోకి మాఫియా ఉంది. ఇద్దరూ దొందూ దొందే. లిక్కర్ విషయంలో మొత్తం మాఫియా రాజ్యమే.' అంటూ వైఎస్ షర్మిల తనదైన శైలిలో హాట్ కామెంట్స్ చేశారు.




తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# టీసీ ఇవ్వకుంటేే పీజీ అడ్మిషన్ రద్దు అనడం సిగ్గుచేటు - జీవన్ ఏబీవీపీ

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ ఒరిజినల్ టీసీ (ట్రాన్సుర్ సర్టిఫికెట్) ఇవ్వకుంటే అడ్మిషన్ రద్దు చేయనున్నట్లు టీజీసీపీటీ ఈ-2024 ఇన్చార్జి కన్వీనర్ ప్రొ. జలపతి చెప్పడాన్ని ఎబీవీపీ తెలంగాణ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్ త్రీవంగా వ్యతిరేకించారు, వారు మాట్లాడుతూ టీజీసీపీటీ విడత కౌన్సిలింగ్ లన్ని పూర్తి అయిన తర్వాత నెల రోజుల వరకు టీసీ సబ్మిషన్ చేసే వీలు ఉంటదని. ప్రభుత్వం స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు... ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు కాబట్టి మీరు ఫీజు కడితేనే టీసీలు ఇస్తామని షరతులు పెట్టడం వలన విద్యార్థులు సకాలంలో ఇవ్వలేకపోతున్నారు... వీటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్, మరియు టీజీసీపీటీ ఇన్చార్జి డైరెక్టర్ మరొకసారి పునరాలోచించాలని జీవన్ విజ్ఞప్తి చేశారు...



# కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ...

## జర్నలిజం విలువలకు కట్టుబడి ఉండాలి... మోతె వెంకట్ రెడ్డి

**తెలంగాణవీణ, కాప్రా**




కాప్రా ప్రెస్ క్లబ్ ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు క్లబ్ లో ఉన్న మెజారిటీ సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో ఎన్నికల అధికారి మోతె వెంకట్ రెడ్డి ప్రకటించారు. ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఉల్లోజు శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బి. విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వేముల శంకర్, ఉపాధ్యక్షులుగా ఆదిమూలం శ్రీనివాస్,ఎండి అక్బర్, జి.గోపాల్ గౌడ్ ఏ. నటరాజ్ , కొశాధికారిగా రుద్రగోని నర్సింగ్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బసంత్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సురేష్ , ప్రశాంత్, కార్యనిర్వహక కార్యదర్శులుగా వెంకట్, కార్యవర్గ సభ్యులుగా,రవి కిరణ్, ప్రధాన సలహాదారునిగా మోతె వెంకటరెడ్డి, సలహా దారులుగామెరుగు చంద్రమోహన్, టి.మల్కయ్య, జి. చంద్రమౌళి, జ్యోతిర్మయి చారి, సహదేవ చారి, కేసీ మోహన్, శ్రీనివాస రావు, కడియాల రమేష్ సత్యనారాయణ, శనిగరం అశోక్, సీర శ్రీనివాస్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్నలిస్ట్ మిత్రులందరూ జర్నలిజం విలువలకు కట్టుబడి పనిచేయాలని మోతె వెంకట్ రెడ్డి సూచించారు.

# ఘనంగా వాల్మికి జయంతి

**తెలంగాణవీణ - కూకట్ పల్లి**

రామాయణాన్ని జనహృద్యంగా రచించిన వాల్మీకి చరితార్థుడని అన్నారు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ . వాల్మీకి జయంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీలో, గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకుడు రంగస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామాయణం ఇతిహాసాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా రచించిన వాల్మీకి, తన పేరును చరిత్రలో లిఖించుకున్నారన్నారు. వాల్మీకి సోదరులను ఈ సందర్భంగా రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శేరీ సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ , పొడుగు అప్పారావు , నలినీకాంత్ , ఫణి కుమార్ , తదితరులు పాల్గొన్నారు





# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది తెలంగాణా ప్రభుత్వం కాదా

## పి సీ సి అధికార ప్రతినిధి శ్రీ రంగం శ్రీను

**తెలంగాణా వీణా హైదారాబాద్.**




తెలంగాణా ప్రభుత్వ హయంలో అనేక అక్రమాలు జరిగాయి.ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని పి సి సీ అధికార ప్రతినిధి శ్రీ రంగం శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం గాంధీ భవన్ లో మీడియా తో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడే హక్కు కే సీ ఆర్.కు లేదని. ఏ ముఖ్య మంత్రి చేయని అవినీతి మీరే చేశారు.కాబట్టి పరిపాలన కోల్పోయిన కే సీ ఆర్ ను ప్రజలే గమనిస్తున్నారని, ఆరోపించారు. 80 వేల కోట్లు 9నెలల్లో ఏం చేశారు.అని కే టీ ఆర్ అడగడం పై సిగ్గుందా.అని మండిపడ్డారు.మీరు చేసిన అప్పులు 50వేల కోట్లు మా సీ ఎం కట్టుడుకే సరిపోతున్నాడు. ఏం మాట్లాడుతున్నావు కే సి ఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు అన్నారు.లక్షల కోట్ల రూపాయలతో కాళేశ్వరం కట్టి లక్ష ఎకరాలకు కూడా నీళ్ళియ్యక పోతివి,ఎన్నో ప్రాజెక్టులు కట్టి కోట్లు దోచుకుంటివి అదే శిక్ష అనుభవిస్తున్నా వుఅన్నారు. మీ హయంలో అవినీతి ఎక్కడ జరుగలేదు. ప్రతీ దాని పై అప్పులు కుప్పలు చేశావు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు కోల్పోయారు.మీకు కే సి ఆర్ కు కే టీ ఆర్ కు గానీ మాట్లాడే హక్కు లేదన్నారు.

# అర్ధరాత్రి మద్యం జోరు

## -నిబంధనలు బేఖాతర్-చోద్యం చూస్తోన్న అధికారులు

**తెలంగాణవీణ, కాప్రా**



సమయానికి మించి మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మామూలుగా అయితే వైన్స్ లు, బార్లు నిబంధనల ప్రకారం రాత్రి 12 గంటల వరకే అమ్మకాలకు అనుమతులుంటాయి. కానీ ఈ బార్ 24బ7 మందుబాబులకు అందుబాటులో ఉంటోంది. కూత వేటు దూరంలోనే పోలీస్ స్టేషన్ ఉన్నా సదరు బార్ నిర్వహకులు మాత్రం తమకేంటి అంటూ మద్యం అమ్మకాలను జోరుగా కొనసాగిస్తుంటారు. అర్ధరాత్రి దాటితే మద్యం అమ్మకాలు జోరుగా నిర్వహిస్తారు. అధిక ధరలతో మందుబాబుల జేబులకు చిల్లువేసి ఆదాయాన్ని పెంచకుంటున్నారు. పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న బార్ బార్ సమయాల్లో కంటే అర్ధ రాత్రే మందుబాబులతో కిటకిటలాడుతోంది. నిత్యం మద్యరాత్రి మద్యం అమ్మకాలు చేపట్టడంతో తరచూ గొడవలు జరుగుతున్న సంఘటనలు చొటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా సబంధిత అధికారులు స్పందించి అర్ధరాత్రి అమ్మకాలు జరుపుతున్న మద్యం దుకాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.




# మేస్ డిపాజిట్లు లేకుండా పీజీ విద్యార్థులకు హాస్టల్ మరియు మేస్ సదుపాయాలు కల్పించాలి

## ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అలివేలి రాజు

**తెలంగాణ వీణ/ఓయూ:**




ఉస్మానియా యూనివర్శిటీ లో కష్టపడి చదువు కొని పిజి సీట్ సంపాదించిన మొదటి మరియు రెండో సంవత్సరం చదువుతున్న విద్యా ర్థులకు ఉస్మానియా యూనివర్సిటీ యాజ మాన్యం మేస్ డిపాజిట్ల పేరుతో అక్రమంగా వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యా ర్థులను బాధకు గురిచేస్తుంది. దాదాపు వేలాది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయక రేక్కడితే గానీ డొక్కడాన్ని పరిస్థితుల్లో ఉన్న విద్యార్థుల తల్లితండ్రుల నుండి ఇప్పుడు ఉన్న పరిసితుల్లో వేలాది రూపాయలు వసూలు చేయడం చాలా దుర్మార్గం . వెంటనే విద్యా ర్థుల పరిస్థితులను దృష్టి లో ఉంచుకొని మేస్ డిపాజిట్లు లేకుండా విద్యార్థులకు హాస్టల్ మరియు మేస్ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.లేని యెడల విద్యార్థుల సమస్యల సాధన కోసం పెద్ద ఎత్తున ఏబీవీపీ ఉద్యమం చేస్తుంది అని వారు డిమాండ్ చేశారు.

# యాదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న సినీ నటుడు సుమన్..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని సినీ నటులు సుమన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించారు.అనంతరం ఆలయ ఈఓ భాస్కరరావు స్వామివారి అభిషేక మహా ప్రసాదం లడ్డూను అందజేశారు.



# డివిజన్లోని ప్రతి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తా.

## 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం ..

## కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి**

డివిజన్లోని ప్రతి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ తెలిపారు. గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని కస్తూర్బా నగర్ లో 20 లక్షలతో సిసి రోడ్ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, బాబు, సత్యనారాయణ, ఉమేష్ సింగ్, బి కే శ్రీనివాస్, కిషోర్, హబీబ్, బషీర్, సుధాకర్, నారాయణ, సోమయ్య, శివకుమార్, జహీర్, శాంతాబాయి, స్వప్న, రాధా, విజయ్ కుమారి, తదితరులు పాల్గొన్నారు



# శ్రీ స్వామి వారి దివ్య విమాన గోపురం బంగారు తాపడం కోసం 10,00,116/- విరాళం..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం దివ్య విమాన గోపురం బంగారు తాపడం కోసం సైదా బాద్ హైద్రాబాద్ వాస్తవ్యులు కంకర్ సూద్వీర్ రెడ్డి 10,00,116/- చెక్కును ఆలయ ఈఓ భాస్కరరావు కు అందజేశారు.



# బీఆర్ఎస్ నాయకులు రేగిళ్ళ సతీష్ జన్మదిన వేడుకలు

**తెలంగాణవీణ , కాప్రా**

తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ళ సతీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కుని గురువారం పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంటు ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, తొలి మేయర్ బొంతు రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్చార్జి మందమల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, బొంతు శ్రీదేవి యాదవ్, జక్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని రెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి,గొల్లూరి అంజయ్య, వివిధ పార్టీ సీనియర్ నాయకులు మరి మోహన్ రెడ్డి, సాయి జన్ శేఖర్, మహేష్ గౌడ్,ప్రసాద్, కాసం మైపాల్ రెడ్డి, షేర్ మణమ్మ, బదురుద్దీన్, రమేష్ యాదవ్, పత్తి కుమార్, బోదాసు లక్ష్మీనారాయణ,నవీన్ గౌడ్, ఆంజనేయులు, విటల్ నాయక్, నాగిళ్ల బాల్రెడ్డి, నాగ శేషు, రహీం, మంజుల సీతారాం రెడ్డి, కొప్పుల కుమారు, ఇందిరా గౌడ్ , భానుమతి,సతీష్ బాబు,గగన్ కుమార్, మహేష్, సుహాన్ సింగ్, సుడుగు మహేందర్ రెడ్డి, ఇంద్రయ్య, తోటకూర శ్రీకాంత్, ప్రవీణ్, కుమార్ యాదవ్, బాల్ నరసింహ, పచ్చ పాండు, దూడల సామమూర్తి గౌడ్, మల్లారెడ్డి, బాబురావు, పూర్ణ యాదవ్, యాకన్న, గడ్డం శీను, గిల్బర్, బైరి భాస్కర్ గౌడ్, పవన్, మరాఠీ రవీందర్, నాగేశ్వర్ రెడ్డి, శివకుమార్, నవీన్, బంటి ,శ్రీకాంత్ గౌడ్, సోమనాథ్, నంబూరి నాగేంద్రరావు, సత్తిరెడ్డి, హరినాథ్ రెడ్డి, శేఖర చారి,ఖాన్, ప్రసాద్,సింగం రాజు,రాజు వంశరాజ్, సురేష్ నాయక్, గుడ్డి శ్రీకాంత్, ధర్మేష్, శ్రీనివాసరావు, అశోక్ రావు, చందర్ రావు వివిధ కాలనీ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పత్రికా సోదరులు తదితరులు పాల్గొన్నారు








# సేఫ్టీ మొకులను అందజేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గౌడన్నలకు ప్రమాదవశాత్తు మరణాలు సంభవించకుండా సేఫ్టీ మొకులను అందజేసిన ఆలేరు ఏం ఎల్ ఏ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు భూవనగిరి ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సైదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేవేందర్ గౌడ్ ఆలేరు ఎక్సైస్ సిఐ మరియు ఎక్సైస్ సీఐలు ఆలేరు ఎక్సైజ్ ఎస్సై ఆలేరు ఎక్సైజ్ సిబ్బంది అదేవిధంగా పెద్ద ఎత్తున పాల్గొన్నా గౌడన్నలు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు జిల్లా.మండల నాయకులు ఆలేరు పట్టణ నాయకులు పాల్గొన్నారు





# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**తెలంగాణా వీణా హైదారాబాద్**

గాంధీ భవన్ లో వాల్మీకి జయంతి నీ ఘనంగా జరుపుకున్నారు.పి సీ సీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎస్ సి కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతన్ వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.అనంతరం కొమురంభీమ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు సమర్పించి నివాళులర్పించారు.స్వీట్లు పంచి పెట్టారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పత్రియ కుమార్. డి సి సి కో ఆర్డినేటర్ ప్రమోద్ కుమార్. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్

## –అక్రమ కబ్జాలు కాపాడుకునేందుకే పేదలను అడ్డుపెట్టుకుంటున్న బిఆర్ఎస్

## – జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

**తెలంగాణ వీణ గజ్వేల్**

రాష్ట్రంలో రేషన్ కార్డులు లేని మరో నాలుగు లక్షల మంది రైతులకు త్వరలోనే ప్రభుత్వం పంట మాఫీ వర్తింపజేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్, మోగుల చెరువు తండాకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు సుమారు అరవై మంది కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న 22 లక్షల మంది రైతులకు రూ 18 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. అలాగే రూ 2 లక్షలకు పైగా రుణ%శీ% ఉన్న రైతులకు నిబంధనల మేరకు రుణమాఫీ అమలు చేయనుండగా, రైతు భరోసా, పంటల బీమా పథకాన్ని వర్తింపజేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమాన్ని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం కాగా, ఇందుకు కేటీఆర్, హరీష్ రావుల రెచ్చగొట్టే చర్యలే నిదర్శనమని ఎద్దేవా చేశారు. మూసి సుందరీకరణతో పాటు సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం దృష్టి సారించగా, బిఆర్ఎస్ నేతల కబ్జాలు బయటపడతాయనే భయంతో గుర్తించిన పేదలను తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలిపారు. అయితే మూసి ప్రక్షాళనతో నష్టపోతున్న వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తూ ఆదుకుంటుండగా, కేటీఆర్, హరీష్ రావులు జీర్ణించుకోలేకపోతున్నట్లు విమర్శించారు. అంతేకాకుండా గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు తీవ్ర భారం అవుతుండగా, పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం ఉంటుందని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలతో మమేకమై పని



చేయాలని, కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయడంతో పాటు ప్రతిపక్ష పార్టీల విమర్శలను తిప్పికొట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సత్తయ్య, అజ్గార్, డప్పు గణేష్, అంజత్, కిష్ట రెడ్డి తదతరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న 7700 కోట్ల బోధన ఫీజులు బకాయిలను సత్వరమే విడుదల చేయాలి

## - ఏ ఐ వై ఎఫ్-ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

**తెలంగాణవీణ, కాప్రా**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 7700కోట్ల ఇంటర్మీడియట్,డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ,బీఈడీ తదితర కోర్సుల విద్యార్థుల బోధన మరియు ఉపకారవేతన ఫీజు బకాయిలను సత్వరమేవిడుదల చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. అఖిల భారత యువజన సమాఖ్య మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసిఐఎల్ అంబేద్కర్ చౌరస్తా లో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పథకానికి తూట్లు పొడుస్తున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యా రంగాన్ని అభివృద్ధి పరచి, మేధో సంపత్తిని పెంచాల్సిన పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేయాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021-24 విద్యాసంవత్సరం నాటికే రూ.7700 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఫీజుల విడుదల్లో ఆలస్యం, సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీజు బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా కళాశాలలకు టోకెన్లు ఇస్తున్నా, ట్రెజరీ నుండి మాత్రం నిధులు మంజూరు కావడం లేదని ఆరోపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల ప్రచారంలో నేతలు బోధన ఫీజుల బకాయిలను విడుదల చేస్తామని విద్యార్థుల పక్షాన ఉంటామని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని ప్రస్తుతం విస్మరిస్తున్నట్లు అనుమానం కలుగుతోందని వారు ఎద్దేవా చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో వందలాది ప్రైవేట్ కళాశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనీ, ప్రధానంగా అధ్యాపకుల జీతభత్యాలు, కళాశాలల నిర్వహణ తదితర సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో విద్యా రంగ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి బాబు, శేఖర్, కార్యవర్గ సభ్యులు మహేష్,సోహైల్, అజీమ్ పాషా,ఆర్తి, అస్మా, దేవి, సంధ్య,నీలిమ, మధురిమ, కీర్తన, నయన, స్వాతి,మంజులత లతో పాటు 400మంది బాధిత విద్యార్థులు పాల్గొన్నారు.




# గీత కార్మికుల కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## –ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడన్నలకు సేఫ్టీ మోకులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లా డుతూ గీత కార్మికుల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడన్నలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. గౌడ్ అన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రస్తుత గవర్నమెంటు గౌడ్ అన్నల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సారించి వారి కోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి దానికి గౌడన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ అఖిట్లను అందజేయనున్నారు. దీనిని దశలవారీగా ట్రైనింగ్ ఇచ్చి వారికి దశలవారీగా అంద జేస్తూ అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. గీత కార్మికుల రక్షణకు ప్రతీ నియోజకవర్గంలో 400 మందికి ప్రభుత్వం ఈ కిట్లు పంపిణీ చేస్తోందన్నారు.ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని .ప్రభుత్వ భూముల్లో ఈత,తాటి చెట్లను పెంచేందుకు సర్కార్ ఆలోచిస్తోందన్నారు. ప్రతీ గీత కార్మికుడికి గుర్తింపు కార్డుతో పాటుగా 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పింఛన్ లు అందజేస్తామని చెప్పారు





## ఆర్చరీలో పల్లవి విద్యార్థికి స్వర్ణ పతకం..

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

సరూర్‌నగర్‌లోని పల్లవి అవేర్ ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన లోహిత్ ఆనంద్ ఆర్చరీలో గోల్డ్ మెడల్ సాధించాడు. 2024, అక్టోబర్ 16న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ ఆర్చరీ పోటీలో అండర్-15 విభాగంలో మాస్టర్ లోహిత్ ఆనంద్ ఈ బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. లోహిత్ ఆనంద్ ప్రతిభ, అంకిత భావానికి ఇదొక నిదర్శనంగా చెప్పొచ్చు. అలాగే అతణ్ని ప్రోత్సహించిన పాఠశాల నిబద్ధత ఈ విజయంలో ప్రతిబింబిస్తోంది. స్కూల్ ప్రిన్సిపాల్ చారు జైన్ ఈ సందర్భంగా లోహిత్ ఆనంద్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అతని కృషి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని ఆమె ప్రశంసించారు. "లోహిత్ ఆనంద్ విజయం.. అతని సంకల్పం, పట్టుదలకు నిదర్శనం. మేము అతని విజయానికి ఎంతో గర్విస్తున్నాం. అలాగే మా విద్యార్థులందరినీ విద్యతో పాటు క్రీడలలో రాణించేలా ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉంటాం." అని చారు జైన్ వ్యాఖ్యానించారు. అలాగే స్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ సందీప్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది మొత్తం లోహిత్ ఆనంద్ అత్యుత్తమ ప్రతిభను ప్రశంసించారు. పాఠశాలలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడంలో, విద్యార్థులను అథ్లెటిక్స్‌లో చురుగ్గా పాల్గొనేలా ప్రేరేపించడంలో తామెప్పుడూ ముందుంటామని తెలిపారు. మాస్టర్ లోహిత్ ఆనంద్ విజయం తమకు గౌరవాన్ని తెచ్చిపెట్టడమే కాకుండా తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది.




## వారసత్వ హక్కులు లేని వారి నుంచి ఎలా కొంటారు

### ప్రశ్నించిన యూసఫ్ బేగం వారసులు

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి..**

వారసత్వ హక్కులు లేని వారి నుంచి భూము లను ఎలా కొంటారో చెప్పాలని మల్కాజి గిరి మాజీ మున్సిపల్ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డిని యూసఫ్ బేగం వారసులు అత్తాపూర్ కు చెందిన హాజీబేగం, మాజీద్ షరీఫ్ లు ప్రశ్నించారు. మౌలాలి డివిజన్ ఆర్టిసి కాలనీలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాజీ చైర్మన్ పేర్కొన్న మౌలాలి తిరుమలనగర్ లోని 398,399,409 సర్వే నంబర్లలో భూమిపై తాజ్ ఉన్నీసా బేగంకు 1966 లోనే హక్కులు కోల్పోయారని తెలిపారు. ఆమె వారసురాలైన కూతురు తహెర్ ఉన్నిసాబేగం తన తల్లి కంటే ముందే మరణించడం వల్ల ముస్లిం లా ప్రకారం తాజ్ ఉన్నిసా బేగం భూమిపై హక్కులు లేవన్నారు. తాజ్ ఉన్నిసా బేగం బతికి ఉన్నంత కాలం సదరు భూమిపై వచ్చే ఆదాయంలో కొంత డబ్బును జీవన భృతి కోసం పొందే విధంగా ఆమెకు, యూసఫ్ బేగం కు హైకోర్టు ద్వారా 211/1966 ప్రకారం రాజీ కుదిరిందని తెలిపారు. ఆమె మరణం అనంతరం ఆ హక్కుకు కూడా కోల్పోయారని వివరించారు. ఇది తెలియని మాజీ మున్సిపల్ చైర్మన్ తప్పుడు పత్రాలు సృష్టించి వారసత్వ హక్కులు లేని వారి నుంచి కొనుగోలు చేశానని చెబుతున్నట్లు తెలిపారు. నాడు రాజకీయ అండ దండలతో సూర్య నారాయణరెడ్డి తప్పుడు పత్రాలు సృష్టించి మా భూమిని లాక్కోవాలని ప్రయత్ని స్తున్నట్లు ఆరోపించారు. మాకు వార సత్వంగా వచ్చిన మొత్తం 315 ఎకరాల్లో పేదలకు ఇళ్ల స్థలాల కోసం పట్టా చేశామన్నారు. రైల్వే శాఖ భూ సేకరణ లో 69 ఎకరాలు పోతే నష్ట పరిహారం తీసుకున్నట్లు తెలిపారు. మేము వారసులం కావటం వల్లే కేంద్ర ప్రభుత్వం మాకు నష్ట పరిహారం ఇచ్చింద న్నారు. ఈ భూమిని



యూసఫ్ బేగం వారసులమైన మేము కె.చంద్ర ప్రకాష్ కు జీపీఏ చేశామన్నారు. సదరు సర్వే నంబరులలోని 19 ఎకరాలపై కన్నేసిన సూర్య నారాయణ రెడ్డి దానిలోని 70 గజాల చొప్పున రెండు ఇళ్ల స్థలాలకు పన్ను కడుతూ భూమి మొత్తం పన్ను కడుతున్నట్లు అబద్ధాలు చెబుతున్నడన్నారు. నలుగురుకి ఆదర్శంగా ఉన్నాను అని చెప్పుకునే మాజీ చైర్మన్ ఇలాంటి తప్పుడు పనులు చేయటంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## యువత చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

భువనగిరి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీ ని గురువారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి భువనగిరి కోట వరకు నిర్వహించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయం వద్ద కాగడ వెలిగించి జెండా ఊపి ఈ ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు. జిల్లాలోని మారు మూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, క్రీడల వైపు మొగ్గు చూపాలి అనే ఒక ఉద్దేశంతో మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, సీఎం సీయూపీ 2024 టార్చ్ రిలే ర్యాలీని అక్టోబర్ 3 నాడు ఎల్బీ స్టేడియంలో ప్రారంభించాన్నారు. గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ యువతలో మెరికలంటి క్రీడాకారులను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీర కంగా దృఢంగా ఉండడమే కాకుండా, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో



## వైద్యుల నిర్లక్ష్యంతో యువతి మృతి ...

### ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన..

**తెలంగాణవీణ, కాప్రా**



వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఒ యువతి మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చొటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మదాపూర్ గ్రామానికి చెందిన నికిత (23) బుధవారం చాతిలో నొప్పి వస్తోందని కుషాయిగూడ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య కొసం చేర్పించారు. అయితే ఆసుపత్రి వైద్యులు పరీక్షించి ఏలాంటి ప్రాణహాని లేదని చెప్పారనీ మృతురాలి మేనమామ తునికి వెంకటేష్ ఆరొపించారు. ఆరోగ్యశ్రీ వస్తోందని కాల యాపన చేయడంతో నికిత మృతిదచెందిందని ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఆరోగ్యంగా నడుచుకుంటూ వచ్చి ఆసుపత్రిలో చేరిన నికిత డాక్టర్ల నిర్లక్షం తోనే మృతి చెందిందనీ ఇలాంటి ఆసుపత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు

## విమానాలకు వరుస బాంబు బెదిరింపులు

### ఎయిరిండియా విమానానికి మళ్లీ బెదిరింపు

### పరిస్థితిని సమీక్షించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు


**ముంబై,అక్టోబర్17(తెలంగాణ వీణ):**

వరస బాంబు బెదిరింపుల ఘటనలు భారత విమానయాన రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. వరసగా నాలుగో రోజు కూడా బాంబు బెదిరింపు వచ్చాయి. ముంబై నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ల్యాండింగ్‌కి కొన్ని గంటల ముందు ఎమర్జెన్సీ సిగ్నల్స్‌ని పంపించినట్లు ఫ్లైట్ ట్రాకర్ ఫ్లైట్ రాడార్ 24 గురువారం తెలిపింది. విమానం 'స్క్వాకింగ్ 7700' కోడ్‌ని పంపించింది. ఇది సాధారణ అత్యవసర పరిస్థితిని తెలియజేస్తుంది. ముంబై నుంచి ఎయిర్ ఇండియా విబమానం గురువారం ఉదయం 7.05 గంటలకు టేకాఫ్ అయింది. తూర్పు ఇంగ్లండ్ మీద ప్రయాణించే సమయంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. విమానం షెడ్యూల్ ప్రకారం లండన్ హీత్రూ విమానాశ్రయంలో మధ్యాహ్నం 12.05 గంటలకు దిగాల్సి ఉంది. 'స్క్వాకింగ్ 7700' విమాన పరిస్థితిని సమీపంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌కి తెలియజేస్తుంది. నాలుగు రోజుల్లో కనీసం 20 విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ రోజు 5 ఎయిర్ ఇండియా, రెండు విస్తారా, రెండు ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బాంబు బెదిరింపుల అంశంపై నిన్న పార్లమెంటరరీ స్టాండింగ్ కమిటీ సమావేశమైంది. దీనికి సివిల్ ఏవియేషన్ మినిస్టీ, డీజీసీఏ అధికారులతో ఆ శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు సమావేశమయ్యారు. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, ప్రయాణీకులు భద్రతే తమ ప్రాధాన్యమని ఆయన అన్నారు. ఈ ఘటనలపై సమగ్ర నివేదిక పంపాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖను హోం మంత్రిత్వ శాఖ కోరింది.

## యాదగిరిగుట్ట శరత్ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక సేవ....

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట :**

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దివ్య దేవాలయములో శరత్ పౌర్ణిమ పురస్కరించుకొని ఆలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక సేవ గావించారు. మండపంలో వేంచేపు చేసి వేద విన్నపాన్ని , దివ్య ప్రబంధ పారాయణం విన్నవించి విశేష ప్రసాద వితరణ చేశారు








## రామగుండంకు మహర్దశ

### అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి మోక్షం

**కరీంనగర్,అక్టోబర్17(తెలంగాణ వీణ):**

రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. త్వరలోనే రుడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్కాన్ సింగ్ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం రుడా ఏర్పాటుకు అంగీకరించినట్లు తెలిసింది. అధికారికంగా రుడా ఏర్పాటు ఉత్తర్వులు వెలువడితే రామగుండంకు మహర్దశ రానుంది. ఎన్నికల హామీని నెరవేర్చబోతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ను పారిశ్రామిక ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.






# రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాడు

**విద్యా వ్యవస్థను నాశనం చేయడమే రేవంత్ రెడ్డి ధ్యేయమా ?.**

**24 గంటల్లోగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడి.**

**-బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.**




**తెలంగాణ వీణ/ఓయూ:**

రాష్ట్రంలో విద్యావ్యవస్థను నాశనం చేయడం, పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడం, విద్యాసంస్థలను భ్రష్టు పట్టించడమే గేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకుండా గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ 7600 కోట్లు బకాయిలు పెట్టీ విద్యా వ్యవస్థను కుంటుపడడానికి ఉద్దేశ పూర్వకంగా పనిచేస్తున్నారని, గత సంవత్సర కాలంగా గురుకులాలకు ఫుడ్ ప్రవిషన్ బిల్లులు ఇవ్వకుండా గురు కులాలకు తాళాలు వేసే పరిస్థితి ఎదురవు తుందని ఈ సమస్యలు పరిష్కరించాలని డిగ్రీ పీజీ కళాశాల యజమాన్య సంఘం గత 4 రోజు లుగా బంద్ పాటిస్తున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఏమిటని, వారు ముఖ్యమంత్రి గారిని కలవడానికి పదిసార్లు ప్రయత్నం చేసిన సమయం ఇవ్వకపోవడం కారణం ఏమిటని ప్రశ్నించారు. గత నాల్గు రోజులుగా డిగ్రీ పీజీ ఫార్మసీ కాలేజీలు బందు పాటిస్తుండడం వల్ల విద్యార్థులంతా రోడ్లపై ఉన్నారని కానీ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు కూడా లేదని, మొద్దు నిద్ర పోతున్నారని అన్నారు. 24 గంటల్లోగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే రేపు సెక్రటేరియట్ ముట్టడి చేస్తామని, అంబేద్కర్ సాక్షిగా ప్రభుత్వమా విద్యార్థులు తేల్చు కుంటామని అన్నారు. ఈ సెక్రటేరియట్ ముట్టడికి విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ఉద్యమకారులు సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి చేరాల వంశీ నేత, దాడి అజయ్, కిరణ్ యాదవ్, కీర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరేలా చేయడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం-మందుముల పరమేశ్వర్ రెడ్డి

**తెలంగాణ వీణ, ఉప్పల్**



రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పర మేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయి అన్నారు. ఇవి రెండూ కూడా మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకే రాష్ట్రంలో సరికొత్తగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజక వర్గం లోని ఆరు డివిజన్లలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్ర మానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్రను పోషించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సోషించారు. ప్రభుత్వ ఆలోచనలకు, లక్ష్యాలకు అనుగుణంగా ఈ కమిటీలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి ,టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,సీతరాం రెడ్డి ,నాచారం మహాకాళి దేవాలయ చైర్మెన్ కృష్ణ రెడ్డి ,సుర్వి మురళి గౌడ్ లింగంపల్లి రామకృష్ణ ,ప్రకాష్ రెడ్డి ,మల్లాపూర్ ,నాచారం ,ఉప్పల్ ,రామంతాపూర్ ,హబ్సిగూడ ,చిల్కానగర్ డివిజన్ అద్యక్షులు రఫీక్ ,బాకారం లక్ష్మణ్ ,శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ ,కాప్రా సాయి ,సీనియర్ నాయకులు జలీల్ పశ ,లూకాస్ ,దేవి రెడ్డి ,వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఆకారపు అరుణ్ పటేల్, అమరేశ్వరి గారు,లింగం, నామ్ రాజి రెడ్డి, పూస సత్తయ్య, బొక్క సురేష్, సమియాల్, అజీజ్ ఖాన్,చింతల బాబురావు, బిట్ల రాము, జావేద్, రఘూ వేంద్ర, గణేష్ నాయక్,తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,రాజన్న,ఖజా మౌలానా, తోకట రాజు,చెటపు రాం రెడ్డి, గొరిగే మహేష్,నాగారం వెంకటేష్, భూత్కూర్ రాజు, కంచమిది శ్రీనివాస్, గొరిగే మల్లేష్, తుమ్మల రాజేందర్ రెడ్డి, అల్వల్ భాస్కర్, చింతకింది శ్రీనివాస్, నూతలకంటి రాజు, వర్కల మహేష్ యాదవ్,అన్వార్ పాషా, ఆఫ్జల్, సురేష్ యాదవ్, మౌలానా, నవీన్ యాదవ్, కుమార్ స్వామి, అలుగుల అనీల్ కుమార్,బాకారం అరుణ్, ప్రేమ్, మారేష్, బీరప్ప, మమత గారు,ఎహ్ ఆర్ మోహన్, అబ్రహం, బాలరాజు, మునీర్, చెందు నాయక్, నరేష్, క్రాంతి, బాలు యాదవ్, యూసఫ్, ప్రవీణ్, రాకేష్ ఉమా, చెందు, భారతమ్మ, జయమ్మ, లీలావతి, సుష్మిత, మమతా,మంచాల రఘు, శ్రీరాములు, జంగయ్య, అంజయ్య, మహేందర్, రాధా కృష్ణ, గణేష్, జగదీష్, సిబ్బారావు, భారత్, గీత, జ్యోతి, ప్రేమలత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 1200 కోట్ల కుంభకోణంపై దర్యాప్తు

## మహిళా ఐపీఎస్‌పై సీబీఐ కేసు నమోదు

**ముంబయి,అక్టోబర్17(తెలంగాణ వీణ):**

మహారాష్ట్రలోని ఓ మహిళా ఐపీఎస్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. రూ. 1200 కోట్ల కుంభకోణానికి సంబంధించిన దర్యాప్తు వ్యవహారంలో ఆమె ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడడమే అందుకు కారణంగా తెలుస్తోంది. ఈ విషయాన్ని సీబీఐ తాజాగా వెల్లడించింది. జల్‌గావ్ జిల్లాలోని భైచంద్ హీరాచంద్ రైసోనీ క్రెడిట్ సొసైటీ ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో అనేకమందిని మోసం చేసింది. రూ. 1200 కోట్లకు పైగా కుంభకోణానికి పాల్పడింది. ఈ కుంభకోణం 2015లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసు 2020లో సీబీఐకి బదిలీ అయింది. ఈ వ్యవహారానికి సంబంధించిన కేసులను దర్యాప్తు చేసిన సిట్‌కు ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టకే నేతృత్వం వహించారు. ఈ క్రమంలోనే ఆమె దర్యాప్తులో ఎన్నో అవకతవకలకు పాల్పడినట్లు సీబీఐ పేర్కొంది. ఒకే రోజు ఒక్క నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం.. కేసు కోసం హాజరుకాకుండానే ఫిర్యాదుదారుల సంతకాలను ఫోర్జరీ చేయడంలో అధికారిణి ప్రమేయం ఉన్నట్లు సీబీఐ విచారణలో తేలింది. దీంతో ఆమె నేరపూరిత కుట్రకు పాల్పడినట్లుగా దర్యాప్తు సంస్థ ఫిర్యాదులో ప్రస్తావించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సీబీఐ కేసు నమోదు చేసింది. 2020లో ఈ వ్యవహారానికి సంబంధించి కంపెనీ డైరెక్టర్లపై సీబీఐ కేసు నమోదు చేసింది. మరుసటి ఏడాది ప్రధాన నిందితుడు జితేంద్ర కందారేను పుణె పోలీసులు అరెస్టు చేశారు. అతడిపై విచారణ కొనసాగుతోంది.

# కొమురం భీమ్ పోరాటమే మనకు రక్ష ఆయనే లేకుంటే ఇంత స్వేచ్ఛ దక్కేది కాదు

## భీమ్ వర్ధంతి సభలో మంత్రి సీతక్క

**కొమురం భీం,అక్టోబర్17(తెలంగాణ వీణ):**

ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కొమురం భీం అని.. ఆయన లేకపోతే ఇవాళ మనం ఉండకపోయేవాళ్లమని మంత్రి సీతక్క అన్నారు. కెరమెరి మండలం జోడేఘాట్‌లో కొమురం భీం 84వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ.. కొమురం భీం పోరాటంతోనే ఆదివాసీలకు హక్కులు సిద్ధించాయని కొనియాడారు. కొమురం భీం పోరాట స్ఫూర్తితో సాగిన పోరాటం వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గుర్తు చేశారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ సానుకూలంగా ఉన్నారని సీతక్క తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లక్ష 60 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. మరోవైపు ఫారెస్ట్ అధికారులకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. పోడు భూముల విషయంలో అత్యుత్సాహం చూపించొద్దని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ప్రజలపై దౌర్జన్యం చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కొమురం భీం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్న సీతక్క.. ఇక్కడ రోడ్లు, ఇండ్లు, హాస్టల్?ల అభివృద్ధికి మేము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల నివేదిక రెడీ చేసి ఇవ్వాలని కలెక్టర్ మంత్రి సీతక్క ఆదేశించారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి జోడే ఘాట్ వస్తారని.. జోడేఘాట్ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని.. అధికారులకు మీ సమాచారం ఇవ్వాలని.. సబ్ క్యాస్ట్ చెప్పుకోవాలని ఆదివాసీలకు సూచించారు. ఆడవాళ్ళ జోలికి వస్తే ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని.. మేం వెంటే ఉంటామని భరోసా కల్పించారు. ఇది మీ ప్రభుత్వం.. మీ మనుషులమని అన్నారు.



# రైల్ రిజర్వేషన్ కాల వ్యవధిలో మార్పులు

## -120 రోజుల నుంచి 60 రోజులకు కుదింపు-నవంబర్ ఒకటో తేది నుంచి అమలు

**న్యూఢిల్లీ,అక్టోబర్17(తెలంగాణ వీణ):**

టికెట్ రిజర్వేషన్లకు సంబంధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా.. దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ నిబంధనల్లో మార్పులు చేసింది. నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే, ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ.. అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధన వర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్ , గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పూ లేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టికెట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా.. ఇందులోనూ ఎలాంటి మార్పూ లేదు. ఇదిలా ఉంటే, గతంలోనూ రైల్వే ముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే.. తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ షేరు విలువ 2 శాతం మేర క్షీణించి రూ.873 వద్ద ట్రేడవుతోంది. గడువు కుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సీటీసీకి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

















# రాణించిన బేత్ మూనీ, పెర్రీ.. దక్షిణాఫ్రికా టార్గెట్..?

మహిళల టీ20 వరల్డ్ కప్‌లో తొలి సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా మోస్తర్ స్కోర్ కొట్టింది. దక్షిణాఫ్రికా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో ఆసీస్ బ్యాటర్లు తడబడ్డారు. అయితే.. వికెట్ కీపర్ బేత్ మూనీ(44) సాధికారిక ఇన్నింగ్స్ ఆడింది. విధ్వంసక ఆల్‌రౌండర్ హిట్టర్ ఎలీసా పెర్రీ(31), కెప్టెన్ తహ్లియా మెక్‌గ్రాత్(27) ఫోబె లిచ్‌ఫీల్డ్(16 నాటౌట్)ల మెరుపులతో ప్రత్యర్థికి కఠినమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. నిర్ణీత ఓవర్లలో ఆసీస్ 5 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది.%లీగ్ దశలో దుమ్మురేపిన ఆస్ట్రేలియా బ్యాటర్లు సెమీ ఫైనల్లో దంచలేకపోయారు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో టాపార్డర్ విఫలమైంది. టాస్ గెలిచిన సఫారీ సారథి లారా వొల్వార్డ్ నమ్మకాన్ని నిలబెడుతూ బౌలర్లు చెలరేగారు. డేంజరస్ ఓపెనర్ గ్రేస్ హ్యారిస్(1)ను ఔట్ చేసిన ఖాక సఫారీలకు బ్రేకిచ్చింది. ఆ తర్వాత జార్జియా వరేహం(5)ను మరినే కాప్ పెవిలియన్ పంపింది. దాంతో, 18 పరుగులకే రెండు కీలక వికెట్లు పడ్డాయి. ఆ దశలో బేత్ మూనీ(44) అండగా కెప్టెన్ తహ్లియా మెక్‌గ్రాత్(27) కీలక ఇన్నింగ్స్ ఆడింది.



# న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్.. వరల్డ్ జట్టులోని ఆ ముగ్గురూ ఔట్

మహిళల టీ20 వరల్డ్ కప్‌లో సెమీ ఫైనల్‌కు ముందే ఇంటిదారి పట్టిన భారత జట్టు సొంతగడ్డపై వన్డే సిరీస్ ఆడనుంది. ఐసీసీ మహిళల చాంపియన్‌షిప్ లో భాగంగా న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఇప్పటికే వన్డేల మ్యాచ్‌ల తేదీలను ప్రకటించిన బీసీసీఐ గురువారం స్క్వాడ్‌ను వెల్లడించింది. వరల్డ్ కప్ జట్టులోని ముగ్గురిని తప్పిస్తూ 16 మందితో కూడిన బృందాన్ని సెలెక్టర్లు ఎంపిక చేశారు.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు మరో అవకాశం ఇస్తూ ఆమెకే పగ్గాలు అప్పగించారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఈ మూడు మ్యాచ్‌లకూ ఆతిథ్యం ఇవ్వనుందని బీసీసీఐ తెలిపింది. వరల్డ్ కప్‌లో దారుణంగా విఫలమైన రీచా ఘోష్, పేసర్ పూజా వస్త్రాకర్, ఆశా శోభనలు ఈ సిరీస్‌లో ఆడడం లేదు. మెగా టోర్నీలో గాయపడిన రీచా, పూజాలు తాము అందుబాటులో ఉండడం లేదని సెలెక్టర్లకు చెప్పారు. దాంతో, వాళ్ల స్థానంలో మరొకరిని ఎంపకి చేయాల్సి వచ్చింది.



# నవంబర్ 24, 25న ఐపీఎల్ మెగా వేలం..

ఐపీఎల్ 18వ సీజన్ మెగా వేలంపై ఉత్కంఠ ఇంకా కొనసాగుతోంది. సౌదీ అరేబియాలో లేదా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో వేలం నిర్వహిస్తారంటూ రోజుకో వార్త ప్రచారం అవుతోంది. దాంతో, ఫ్రాంచైజీ యజమానుల్లో, అభిమానుల్లో ఒకింత గందరగోళం నెలకొంది. దీనికంతటికి కారణం.. భారత క్రికెట్ నియంత్రణ మండలి నుంచి అధికారిక ప్రకటన రాకపోవడమే. అయితే.. సౌదీ అరేబియాలోని రియాద్ నగరంలో మెగా వేలం జరగనుందని పక్కా సమాచారం ఉంది.నవంబర్ చివరి వారం లేదా డిసెంబర్ తొలి వారం మెగా వేలం నిర్వహిస్తామని ఇప్పటికే బీసీసీఐ వర్గాలు చెప్పాయి. అయితే.. నవంబర్ 24, 25వ తేదీల్లో ఆటగాళ్ల వేలం పాట పూర్తవుతుందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ తేదీలపై త్వరలోనే బీసీసీఐ నుంచి ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రతి మూడేండ్లకు ఓసారి భారీ స్థాయిలో ఐపీఎల్ వేలం పాటను నిర్వహిస్తారు. 2008 నుంచి ఈ సంప్రదాయన్ని బీసీసీఐ కొనసాగిస్తూ వస్తోంది.ఇంతకుముందు 2022లో మెగా వేలం జరిగింది. దాంతో, ఆనవాయితీ ప్రకారం మూడేండ్ల తర్వాత అంటే 2025లో మెగా వేలం జరిపేందుకు బీసీసీఐ, ఐపీఎల్ పాలక మండలి సిద్ధమవుతున్నాయి. 17వ సీజన్ మినీ వేలంలో మిచెల్ స్టార్క్ రికార్డు ధర పలకగా.. ప్యాట్ కమిన్స్ రెండో స్థానంలో నిలిచాడు. దాంతో, ఈసారి కండ్లు చెదిరే ధర పలికేది ఎవరు? అని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. 18వ సీజన్‌కు ఆరుగురిని మాత్రమే రిటైన్ చేసుకొనే వీలుంది. అందుకని ప్రతి జట్టులో దాదాపు కొత్తవాళ్లు చేరే అవకాశముంది.

# ఆరెంజ్ ఆర్మీకి పేస్ దిగ్గజం గుడ్ బై.. కొత్త కోచ్ ఎవరంటే..?

ఐపీఎల్ 18వ సీజన్‌కు ముందే మాజీ చాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ కు పెద్ద షాక్. బౌలింగ్ కోచ్‌గా సేవలందిస్తున్న పేస్ దిగ్గజం డేల్ స్టెయిన్‌ఫ్రాంచైజీకి గుడ్ బై చెప్పేశాడు. తాను వచ్చే సీజన్‌కు అందుబాటులో ఉండనని ఈ దక్షిణాఫ్రికా లెజెండ్ ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యానికి స్పష్టం చేశాడు.'బౌలింగ్ కోచ్‌గా కొన్ని ఏండ్లు నన్ను కొనసాగించినందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ధన్యవాదాలు. అయితే.. దురదృష్టవశాత్తూ నేను ఐపీఎల్ 2025కి అందుబాటులో ఉండడం లేదు. కానీ, దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా కొనసాగుతాను' అని స్టెయిన్ తన ఎక్స్ పోస్ట్‌లో వెల్లడించాడు. స్టెయిన్ స్థానంలో న్యూజిలాండ్‌కు చెందిన జేమ్స్ ఫ్రాంక్లిన్ కు ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు అప్పగించింది హైదరాబాద్ ఫ్రాంచైజీ.



# మరికాసేపట్లో తొలి సెమీఫైనల్.. బ్యాటింగ్ ఎవరిదంటే..?

మహిళల టీ20 వరల్డ్ కప్‌లో తొలి సెమీఫైనల్‌కు మరికాసేపట్లో తెర లేవనుంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా తో ఫైనల్ బెర్తు కోసం దక్షిణాఫ్రికా తలపడుతోంది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సఫారీ సారథి లారా వొల్వార్డ్ బౌలింగ్ తీసుకుంది.ఏడోసారి టైటిల్ వేటలో దూసుకెళ్తున్న ఆసీస్ ఏ మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన ఆసీస్‌ను దక్షిణాఫ్రికా బౌలర్లు ఏ మేరకు నిలువరిస్తారో చూడాలి. పాకిస్థాన్‌పై బ్యాటింగ్ చేస్తుండగా గాయపడిన ఆసీస్ కెప్టెన్ అలీసా హేలీ ఈ మ్యాచ్‌కు దూరమైంది. దాంతో, ఆల్‌రౌండర్ తహ్లియా మెక్‌గ్రాత్ జట్టును నడిపించనుంది.

2025 :
ఇండియన్
ప్రీమియర్ లీగ్ 17వ
సీజన్ రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మెగా వేలం కోసం సిద్ధమవుతోంది. 'రైట్ టు మ్యాచ్'తో కలిపి ఆరుగురిని అట్టిపెట్టుకొనేందుకు బీసీసీఐ అవకాశం ఇవ్వడంతో ఎవరిని వదిలేయాలి? అనేదానిపై కసరత్తు మొదలెట్టింది. రిటైన్ చేసుకొనే ఆటగాళ్లపై హైదరాబాద్ యాజమాన్యం చాలా స్పష్టతతో ఉన్నట్టు సమాచారం. అంతేకాదు ఈసారి రికార్డు ధరకు ఎవరిని రిటైన్ చేసుకోవాలో కూడా ఫ్రాంచైజీ ఓ నిర్ణయానికి వచ్చిందట.%అలాగని.. ఇంకెవరు జట్టును ఫైనల్ చేర్చిన కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (%ఖ్ఞ జబఎఎఱఅం%) అనుకుంటే మీరు పొరబడినట్టే. గత రెండు సీజన్లలో అదరగొట్టిన చిచ్చరపిడుగు హెన్రిచ్ క్లాసెన్ (%ఎవఅతీఱఎష్ట్ర ఖశ్రీఱంంవఅ%)కు రూ.23 కోట్లు చెల్లించేందుకు హైదరాబాద్ యాజమాన్యం సిద్ధ పడుతోంది. పదిహేడో సీజన్‌లో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లను హైదరాబాద్ ఫ్రాంచైజీ అట్టిపెట్టుకోనుంది. ముఖ్యంగా మినీ వేలంలో రికార్డు ధర పలికి జట్టు పగ్గాలు చేపట్టిన కమిన్స్, విధ్వంసక ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలతో పాటు హెన్రిచ్ క్లాసెన్‌లను ఆరెంజ్ జట్టు రిటైన్ చేసుకోనుంది.


GS9TV తెలుగు

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.


ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811

9703024024



# కెప్టెన్‌కు కాదు చిచ్చరపిడుగుకే 23 కోట్లు.. సన్‌రైజర్స్ అట్టిపెట్టుకునేది వీళ్లనే..?



# త్వరలోనే పట్టాల కెక్కనున్న ఓజి

అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ సినిమాలు ఒకదానివెంట మరొకటి వరుసగా పునః ప్రారంభం అవుతున్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రీకరణ ఇప్పటికే ఊపందుకుంది. విజయవాడలో కీలక సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారు. త్వరలోనే 'ఓజీ' సెట్‌లోకీ అడుగు పెట్టనున్నారు పవన్‌కల్యాణ్. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న 'ఓజీ' చిత్రీకరణని పునః ప్రారంభించినట్టు నిర్మాణ సంస్థ ప్రకటించింది. రామోజీ ఫిల్మ్‌సిటీలో కథానాయకుడు లేని కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. 'హరిహర వీర మల్లు' పూర్తయిన తర్వాత, పవన్‌కల్యాణ్ 'ఓజీ' సెట్లోకి అడుగు పెట్టనున్నారు. ఈ రెండు సినిమాలు వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఎన్నికల కారణంగా గతేడాది వీటి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. వీటితోపాటు 'ఉస్తాద్ భగత్‌సింగ్' కూడా పూర్తి చేయాల్సి ఉంది పవన్. ఆయన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, మధ్యలో సినిమాలకి సమయం కేటాయిస్తున్నారు.





## చిత్రసీమ అండతోనే ధైర్యంగా నిలబడ్డా

### కొండా సురేఖ వ్యాఖ్యలపై మరోమారు స్పందించిన సమంత

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సమంత మరోసారి స్పందించారు. తన వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి మాట్లాడారు. ఇటీవల చర్చనీయాంశమైన కొండా సురేఖ వ్యాఖ్యల గురించి ప్రస్తావించగా.... సమంత ఈవిధంగా స్పందించారు. 'ఈరోజు ఇక్కడ కూర్చోవడానికి ఎంతోమంది మద్దతు కారణం. చిత్రసీమకు చెందిన ప్రముఖుల ప్రేమ, నాపై వారికి ఉన్న నమ్మకమే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. వారు నాలో ధైర్యం నింపారు. కష్టాలను ఎదుర్కోవడంలో వారి మద్దతు నాకెంతో సాయపడింది. వారు నా పక్షాన నిలవకపోతే కొన్ని పరిస్థితులను అధిగమించేందుకు చాలా సమయం పట్టేది. నా చుట్టూ ఉన్నవారి నమ్మకం వల్లే సమస్యలను ఎదుర్కోగలిగాను' అని అన్నారు.

ఆన్‌లైన్ ట్రోలింగ్‌లపై సమంత స్పందిస్తూ.. అలాంటి వాటి గురించి ఎక్కువ ఆలోచించను అని అన్నారు. 'ద్వేషపూరిత సందేశాలను స్వీకరించినప్పుడు వాటి ప్రభావం నాపై పడకుండా చూసుకుంటాను. దాన్ని పంపిన వారు కూడా అలాంటి బాధనే అనుభవించారేమో అని ఆలోచిస్తాను' అని తెలిపారు. ఇక తన అనారోగ్య కారణం వల్ల 'సిటాడెల్: హనీ బన్నీ'ను తిరస్కరించాలని భావించినట్లు సమంత చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో ఆమె స్పై ఏజెంట్‌గా నటించారు. దీని గురించి మాట్లాడుతూ.. దర్శకులు నన్ను ఈ సిరీస్ కోసం సంప్రదించగానే నేను చేయలేనని చెప్పాను. ఈ పాత్రను చేయగలనని నిజంగా అనుకోలేదు. దానికి సరిపోయే నలుగురు హీరోయిన్ల పేర్లను కూడా రాజ్ అండ్ డీకే కు సిఫార్సు చేశాను. వాళ్ళు అయితే ఈ పాత్రకు కచ్చితంగా న్యాయం చేయగలరని చెప్పాను. నేను చేయలేనని వేడుకున్నా. అయినా వాళ్లు పట్టుబట్టి నాకోసం వేచిచూశారు. ఇప్పుడు సిరీస్ పూర్తయ్యాక ఇంత గొప్ప పాత్ర ఇచ్చిన దర్శకులకు థ్యాంక్స్ చెప్పాను. మరొకరిని తీసుకోకుండా నాతో చేయడం నా అదృష్టంగా భావించానని చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన 'సిటాడెల్: హనీ బన్నీ'లో సమంత, వరుణ్ ధావన్‌లు ప్రధానపాత్రల్లో నటించారు. నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సిరీస్ అందుబాటులో ఉండనుంది.






# సంక్రాంతికి మారిన గేమ్‌ఛేంజర్


## డిసెంబర్‌పై కన్నేసిన పలు సినిమాలు

సినిమాల విడుదలకు పండుగలే మెయిన్ టా÷-గ్గ్÷ట్. సంవత్సరం సెకెండాఫ్‌లో దసరా, దీపావళి ముఖ్య పండుగలు. వాటిని టార్గెట్ చేసుకుని మేకర్స్ సినిమాల విడుదల ప్లాన్ చేసుకుంటారు. ఈ రెండు పండుగల తర్వాత ఓ మాదిరి చిత్రాలు విడుదలవుతాయి కానీ పెద్ద చిత్రాలను విడుదల చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. ఇకపోతే జనవరి ప్రారంభం, సంక్రాంతికి సినిమాలను భారీగా ప్లాన్ చేస్తారు. అందుకు భిన్నంగా ఇప్పుడు పరిస్థితి ఉంది. డిసెంబరులోనూ పెద్ద సినిమాలు క్యూ కడుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో క్రేజీ సినిమాలు రాబోతున్నాయి. ముఖ్యంగా డిసెంబరుపై చాలా సినిమాల గురి ఉంది. డిసెంబరు 6న 'పుష్ప 2' విడుదలకు సిద్ధమైంది. 20న 'గేమ్ ఛేంజర్' విడుదల అనుకున్నారు. కానీ వాయిదా పడింది. ఆ చిత్రం సంక్రాంతి బరిలో ఉంది. అలా గేమ్ ఛేంజర్ వాయిదా పడిందో, ఆ డేట్ పై మిగిలిన నిర్మాతలు కన్నేశారు. నాగచైతన్య 'తండేల్'ని డిసెంబరు 20న విడుదల చేయాలన్నది ఓ ప్లాన్. అయితే దీనిపై అల్లు అరవింద్ ఇంకా సరైన నిర్ణయం తీసుకోలేదు. డిసెంబరు 20న నితిన్ 'రాబిన్ హుడ్' విడుదల చేసే ఆలోచనలో ఉంది చిత్రబృందం. ఇంద్రగంటి మోహనకృష్ణ, పియదర్శి కాంబినేషన్‌లో 'సారంగపాణి' అనే ఓ సినిమా రెడీ అవుతోంది. ఈ సినిమాను డిసెంబరు 20న విడుదల చేయాలని చూస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా ఇదే డేట్‌ని ఫిక్స్ చేసింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమా రూపుదిద్దుకొంది. డిసెంబరు 21న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని చిత్రబృందం ప్రకటించేసింది. అంతే కాదు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'ను డిసెంబరు 20 లేదా 21న విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నారు. ఆగస్టు 15, వినాయక చవితి, దసరాకి చాల సినిమాలే విడుదలయ్యాయి. అయితే ఏదీ ఆశించిన రీతిలో వసూళ్లు తీసుకురాలేకపోయాయి. మళ్లీ దీపావళికి సినిమాలు వరుస కట్టాయి. డిసెంబర్‌లో క్రిస్మస్‌కు ముందు కూడా ఇలాంటి వాతావరణమే కనిపించబోతోంది. సోలోగా రావడం కంటే ఇలా పోటీ మధ్యలో వస్తేనే కిక్ ఉంటుందని నిర్మాతలు భావిస్తున్నట్లు పరిస్థితి కనిపిస్తోంది.

# బాహుబలి -3 ఉంటుంది

## తమిళ నిర్మాత

## కె.ఈ జ్ఞానవేల్ ఆసక్తికర వ్యాఖ్యలు



బాహుబలి -3' గురించి తమిళనిర్మాత కె.ఈ జ్ఞానవేల్ రాజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమా సత్తాచాటిన ఈ చిత్రం తమిళ వెర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా రెండు భాగాలు సక్సెస్ సాధించి భారీ వసూళ్లు రాబట్టడంతో అభిమానులు పార్ట్ 3 కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా కేఈ జ్ఞానవేల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దీనిపై ఆసక్తికర కామెంట్ చేశారు. 'కంగువా' సీక్వెన్స్‌ల మధ్య గ్యాప్‌ను సమర్థిస్తూ 'బాహుబలి 3' ప్రస్తావనను తీసుకొచ్చారు. 'కంగువా' ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. 'గత వారం బాహుబలి మేకర్స్‌తో చర్చించాను. పార్ట్ 3 ప్లాన్ చేసే పనిలో ఉన్నారు. దానికంటే ముందు రెండు సినిమాలు ఉన్నాయి. వాటి తర్వాతే 'కల్కి 2', 'సలార్ 2' రిలీజ్ అవుతాయి' అని అన్నారు. దీంతో ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. 'బాహుబలి-3' కోసం వెయిటింగ్ అంటూ ప్రభాస్ ఫ్యాన్ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. గతంలో కూడా రాజమౌళి ఒక సందర్భం లో బాహుబలి-3' గురించి మాట్లాడారు. దీని మూడో భాగం ఉంటుంది. 'బాహుబలి' చుట్టూ జరిగే ఎన్నో సంఘటనలు ఈసారి మీకు చూపించనున్నాం. దీనికి సంబంధించిన వర్క్ చేస్తున్నాం. మా నిర్మాత శోభు యార్లగడ్డ కూడా ఆసక్తిగా ఉన్నారు. అయితే ఈ సినిమా రావడానికి కాస్త సమయం పట్టొచ్చు. కానీ 'బాహుబలి' రాజ్యం నుంచి ఆసక్తికర వార్త అయితే కచ్చితంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రాజమౌళి..మహేశ్ సినిమాతో 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం చేయబోతున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు, ఫొటో షూట్‌లు జరుగుతున్నాయి. అమెజాన్ అడవుల నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ చిత్రంలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లోనూ ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written